**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08.08.2018.**

# <u>పగటి సమయంలో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే నిందితుడు అరెస్ట్</u>

***అతని వద్దనుండి 20 కేసులలో దొంగతనానికి పాల్పడిన రూ.8 లక్షల విలువ చేసే బంగారం, వెండి మరియు నగదు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.07.08.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్ట్ సమీపంలో విజయవాడ, వై.ఎస్.ఆర్.కాలనీకి చెందిన 30 సంవత్సరాల వయస్సు కలిగిని ఒక వ్యక్తి అనుమానంగా తిరుగుతుండగా అతన్ని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు టైలరింగ్ పని చేస్తుండగా, తనకు ఉన్నటువంటి ఆర్థక ఇబ్బందుల నేపధ్యంలో వాటిని తీర్చుకోను నిమిత్తం దొంగతనాలు చేయుటం తన నేర ప్రవృత్తిగా ఎంచుకుని దాని ద్వారా సులువుగా డబ్బులు సంపాదించ వచ్చునని గత రెండు సంవత్సరాల నుండి విజయవాడ నగరంలో పగటి సమయంలో తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్ళను నిశితంగా పరిశీలించి ఎవరికి అనుమానం రాకుండా తాళాలను అవలీలగా విరగకొట్టి, తలుపులు పైకి లేపి దొంగతనాలకు పాల్పడుతూ పోలీసుల దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో నిందితుడు విజయవాడ నగర్‌లోని అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-6 నేరాలు, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-12 నేరాలు, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 నేరాలను మొత్తం-20 దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్ సింగ్ నగర్, నున్న, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.07.08.2018న విజయవాడ, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్ట్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పై నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన చోరీ సొత్తు రూ.8 లక్షల విలువ చేసే బంగారం, వెండి మరియు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--